

ఇడుపులపాయలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు



చీమకుర్తిలో వైఎస్సార్, బూచేపల్లి సుబ్బారెడ్డి విగ్రహాలకు నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి

రాజన్న అడుగుజాడలే స్ఫూర్తి

- వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ
- ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో ఘనంగా వైఎస్సార్ విగ్రహాలకు నివాళులు
- పలు చోట్ల సేవా కార్యక్రమాలు



ఇడుపులపాయలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ పరిశీలకుడు మారం వెంకారెడ్డి



సంతనూతలపాడులో నివాళులర్పిస్తున్న దుంపా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ రమణమ్మ, సర్పంచ్ నాగమణి

చీమకుర్తి: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అడుగుజాడలనే స్ఫూర్తిగా తీసుకుని ఆయన తనయుడు, ప్రస్తుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శవంతంగా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కొనియాడారు. శనివారం వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి చీమకుర్తిలోని బూచేపల్లి కల్యాణ మంటపం వద్ద, పోలీస్‌స్టేషన్, ఎస్‌ఎస్సీ కాలనీ, గాంధీనగర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ పాలనలో ప్రజల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. చీమకుర్తి మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల రూరల్ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఇడుపులపాయలో నివాళులర్పించి సీఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే టీజేఆర్...

సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌లో నివాళులర్పించారు. అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని కార్యక్రమాల గురించి వివరించారు.

సంతనూతలపాడు మండలంలో...

సంతనూతపాడు మండలంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి ఆధ్వర్యంలో సచివాలయం-1లో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎనికపాడులో సర్పంచ్ తలారి వెంకట్రావు, ఎంపీటీసీ నాగేశ్వరరావు, పార్టీ నాయకుడు తలారి కోటయ్య ఆధ్వర్యంలో నివాళులర్పించారు. పలు గ్రామాలు, చీమకుర్తి, పేర్నమిట్టలోని ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లలో వైఎస్సార్‌కు నివాళులర్పించారు.

బాలికల హైస్కూల్‌కు క్రీడాపరికరాల అందజేత...

వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా జగనన్న ఫౌండేషన్ అధ్యక్షుడు వారా వీర్రాజు శనివారం చీమకుర్తిలోని జెడ్పీ బాలికల హైస్కూల్లో బాలికలకు రూ.20 వేల విలువ చేసే క్రీడాపరికరాలు అందజేశారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగనన్న ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, టీచర్లు పాల్గొన్నారు.

మద్దిపాడు మండలంలో...

మద్దిపాడు: మండలంలోని ప్రతి గ్రామంలో వైఎస్సార్ విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. మద్దిపాడులోని నటరాజ కళాకేంద్రం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి నివాళులర్పించారు. అనంతరం పక్కనే ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పలువురికి పండ్లు పంపిణీ చేశారు. జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు బెజవాడ రాము, జెడ్పీటీసీ తేళ్ల భాగ్యలక్ష్మి పుల్లారావు, నాయకులు మోరబోయిన సంజీవరావు, పిట్టల ఆంజనేయులు, మేకల కృష్ణారెడ్డి, మజీద్, కోఆప్షన్ మెంబర్ మూసా, పైనం ప్రభాకర్, బొమ్మల దేవదాసు, లక్ష్మీనారాయణ, విల్సన్, సన్నపురెడ్డి రమణమ్మ, శశి, సర్పంచ్‌లు మద్దిరాల వెంకటేశ్వర్లు, నారా సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ సింగయ్య జయమ్మ, శ్రీకాంత్, అశోక్, కొత్త సుమన్,పలువురు అభిమానులు పాల్గొన్నారు.

ఏడుగుండ్లపాడులో...

గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పల్లంరెడ్డి బాలాంజనేయరెడ్డి నివాళులర్పించారు. మాజీ వైస్ ఎంపీపీ గుడ్డపాతల రవి, నాయకుడు ఏసు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కొత్తపట్నం మండలంలో...

కొత్తపట్నం: మండలంలోని అల్లూరు, ఆలూరు, గాదెపాలెం, గుండమాల, మోటుమాల, పాదర్తి, రంగాయపాలెం, కె.పల్లెపాలెం, కొత్తపట్నం, గమళ్లపాలెం, రాజుపాలెం, ఈతముక్కల, మడనూరు, సంకువారిగుంట గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఆళ్ల రవీంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ దాచూరి గోపాల్‌రెడ్డి, నాయకుడు వీరేపల్లి రామచంద్రారెడ్డి, కొత్తపట్నం అధ్యక్షుడు బంకా శ్రీధర్, తంబి కాంతారావు, సర్పంచ్‌లు కోడూరి గోపి, పూనూరి మాధవి, గాదె సుబ్బారెడ్డి, నంబూరి సూర్యనారాయణ, ములకా రామిరెడ్డి, జయరావు, వి.ఆనందరావు, కట్టా సౌందర్య, గాలి స్వరూప, కోటేశ్వరరావు, కె.పోలమ్మ, మెడికొండ సునీత, తంబి వెంకటేశ్వర్లు, నాగరాజు, మండల ఉపాధ్యక్షురాలు శెట్టి తిరుపతమ్మ, తాత ఉమామహేశ్వరి, ఎం.శాంతారావు, తాతా శ్రీనివాసులు, బద్దేల జాలిరెడ్డి, ఎంపీటీసీ సీహెచ్ తిరుపతమ్మ, గుడి అరుణ, ఎస్.వీరారెడ్డి, టి.చక్రవర్తి, బి.ప్రమోద్‌రెడ్డి, కేశవరపు కోటిరెడ్డి, కసుకుర్తి శ్రీనివాసులు, మాకాని రాంబాబు, గిరి స్వాములు, రాములు భాగ్యలక్ష్మి, పుల్లమ్మ, ఎం.బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు భారతరత్న ఇవ్వాలి...

నాగులుప్పలపాడు: పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వైఎస్సార్‌కు భారతరత్న ఇవ్వాలని నాగులుప్పలపాడు ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ యాదాల రత్నభారతి కోరారు. నాగులుప్పలపాడులోని వైఎస్సార్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం ఎంపీపీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, ఉచిత వైద్యశిబిరాలను ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ యాదాల అశోక్‌బాబు రక్తదానం చేయడంతో ఎంపీపీ దంపతులు అంజమ్మ కృష్ణారెడ్డి పండ్లరసం అందజేశారు. ఉప్పుగుండూరులో పార్టీ అధ్యక్షుడు మాదాసు రాంబాబు, సర్పంచ్ దేవరకొండ జయమ్మ, ఎంపీటీసీ మున్నంగి వెంకట్రావు, కొంజేటి సురేష్‌లు వైఎస్సార్‌కు నివాళులర్పించారు. లిడ్‌క్యాప్ స్టేట్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్, పొగాకు బోర్డు సభ్యుడు మారెడ్డి సుబ్బారెడ్డి, శాలివాహన కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పేరాల చెన్నకేశవులు, వైస్ ఎంపీపీ కన్నా రాధ, సర్పంచ్‌లు ఘట్టమనేని అశోక్, శీలం రేణుకా సురేష్, చిన్నం సుజాత సురేష్, ఎంపీటీసీలు తాటి అనూరాధ, పాద పవన్, మున్నంగి రమ్య, అన్నెం వెంకట్రామిరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒంగోలు మండలంలోని గ్రామాల్లో...

ఒంగోలు రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు. ముక్తినూతలపాడులో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రాయపాటి అంకయ్య వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు సీమోను, నాయకులు ఎం.రఘుపతి, పెరికల కోటేశ్వరరావు, కె.బ్రహ్మయ్య, దాసు, శశి, లోకేష్, పి.అంజి, కె.అరవింద్, ప్రభాకర్, మోహన్‌రావు, కందుల పున్నారావు పాల్గొన్నారు. కరవది అంబేడ్కర్‌నగర్‌లో, రైల్వేస్టేషన్ వద్ద గల వైఎస్సార్ విగ్రహాలకు రాష్ట్ర ఆర్యవైశ్య ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, ఎంపీపీ పల్లపోలు మల్లికార్జునరెడ్డి, ఎంపీటీసీ మన్నె శ్రీనివాసరావు, సర్పంచ్ డి.కోటేశ్వరరావు, ఆర్యవైశ్య మండల నాయకులు పేరకం సుబ్బారావు, ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు దార్ల బాబూరావు, వైఎస్సార్ సీపీ నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, మిడసల కృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



కొత్తపట్నంలో నివాళులర్పిస్తున్న నాయకులు



చీమకుర్తి జెడ్పీ బాలికల హైస్కూల్లో ఆట వస్తువులు పంపిణీ చేస్తున్న వారా వీర్రాజు



నాగులుప్పలపాడులో నివాళులర్పిస్తున్న ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, నాయకులు



నాగులుప్పలపాడులో రక్తదానం చేసిన యాదాల అశోక్‌కు పండ్లరసం అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



కరవదిలో నివాళులర్పిస్తున్న కుప్పం ప్రసాద్, ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీ



మద్దిపాడులో నివాళులర్పిస్తున్న ఎంపీపీ వాకా అరుణకోటిరెడ్డి, పార్టీ నాయకులు



ఏడుగుండ్లపాడులో నివాళులర్పిస్తున్న నాయకులు



ముక్తినూతలపాడులో నివాళులర్పిస్తున్న రాయపాటి అంకయ్య, నాయకులు

వైఎస్సార్‌కు ఘన నివాళి



ఒంగోలు 33వ డివిజన్ మంగమూరురోడ్డులో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి

- ఒంగోలు నగరంలో వాడవాడలా వర్ధంతి కార్యక్రమాలు
- అన్నదానం, అల్పాహారం, పండ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు
- పాల్గొన్న ఎమ్మెల్యే బాలినేని, ఎంపీ మాగుంట, జంకె

ఒంగోలు: మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఒంగోలు నగరంలోని వాడవాడలా ఉన్న ఆయన విగ్రహాలకు శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలుచోట్ల అన్నదానం, అల్పాహారం, పండ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించగా, ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్థానిక గాంధీనగర్‌లో 33వ డివిజన్ కార్పొరేటర్ పెద్దిరెడ్డి నియంత భాస్కరరెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు.

విశ్వసేవిక ట్రస్టులో...

స్థానిక కరవదివారివీధిలోని విశ్వసేవిక ట్రస్టులో వృద్ధులకు వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతిరావు ఏర్పాటు చేసిన నిత్యావసరాల పంపిణీ కార్యక్రమంలో బాలినేని, మాగుంట పాల్గొన్నారు. వృద్ధుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

మాతాశిశు వైద్యశాల వద్ద...

స్థానిక మాతాశిశు వైద్యశాల వద్ద శంకరశెట్టి రాము ఏర్పాటు చేసిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమానికి బాలినేని, మాగుంట హాజరై వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా విభాగం ఒంగోలు నియోజకవర్గ అధ్యక్షురాలు బైరెడ్డి అరుణ ఆధ్వర్యంలో మాతృమూర్తులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

చర్చిసెంటర్‌లో...

నగరంలోని చర్చిసెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి, అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీ విగ్రహాలకు బాలినేని, మాగుంటతో పాటు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, యువ నాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాదరెడ్డి తదితరులు నివాళులర్పించారు. అనంతరం ఒంగోలు సూపర్ బజార్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ప్రణీత్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లో...

కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లో కొమ్మనబోయిన నాగేశ్వరరావు యాదవ్ ఏర్పాటు చేసిన వైఎస్సార్ సంస్మరణ కార్యక్రమానికి బాలినేని ప్రణీత్‌రెడ్డి హాజరయ్యారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడంతో పాటు పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రణీత్‌రెడ్డిని దుశ్శాలువాతో నాగేశ్వరరావు తదితరులు సత్కరించారు.

కరణం బలరాం కాలనీలో...

స్థానిక కరణం బలరాం కాలనీలో 3వ డివిజన్ కార్పొరేటర్ గండు ధనలక్ష్మి మధు నేతృత్వంలో నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమానికి బాలినేని, మాగుంట హాజరయ్యారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆర్టీసీ బస్టాండు, సెయింట్ జేవియర్స్ వద్ద...

స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పార్టీ 49వ డివిజన్ అధ్యక్షుడు అంగిరేకుల గురవయ్య, నాయకులు నివాళులర్పించారు. సెయింట్ జేవియర్స్ వద్ద 45వ డివిజన్ కార్పొరేటర్ వెన్నపూస కుమారి వెంకటేశ్వరరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పల్నాటి రవీంద్రారెడ్డి నేతృత్వంలో జరిగిన కార్యక్రమాలలో యువ నాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి పాల్గొని వైఎస్సార్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

44, 50 డివిజన్లలో...

స్థానిక 44వ డివిజన్‌లో కార్పొరేటర్ గోపిరెడ్డి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉమామనోవికాస కేంద్రంలో, స్థానిక 50వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు రేలా అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో వెంకటేశ్వరకాలనీలోని మానసిక వికలాంగుల పాఠశాలలో నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలలో కార్పొరేటర్ అంబటి ప్రసాదరావు, బాలినేని ప్రణీత్‌రెడ్డి పాల్గొన్నారు. వైఎస్సార్‌ను స్మరించుకోవడంతో పాటు చిన్నారులకు అన్నదానం చేశారు. నగరంలో అనేకచోట్ల వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ఘనంగా నిర్వహించారు.



చర్చిసెంటర్లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బాలినేని, మాగుంట, నాయకులు



ఒంగోలు మాతాశిశు వైద్యశాలలో బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న బాలినేని, మాగుంట

డీఎస్పీ కుమార్తె వివాహానికి బాలినేని, మాగుంట హాజరు



వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, నాయకులు

ఒంగోలు టౌన్: ఒంగోలు డీఎస్పీ వి.నారాయణస్వామిరెడ్డి కుమార్తె వివాహం శనివారం స్థానిక ఏ వన్ ఫంక్షన్ హాలులో జరిగింది. కడప జలవనరులశాఖ చీఫ్ ఇంజినీర్ హరినారాయణరెడ్డి, వాణి దంపతుల కుమారుడు తరుణ్‌తో డీఎస్పీ కుమార్తె ప్రణతికి జరిగిన వివాహానికి ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎస్పీ మలికాగర్గ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

పందిరిలో కూరగాయల సాగు పరిశీలన

చీమకుర్తి: ఉద్యానవన అధికారిణి సంధ్య శనివారం బండ్లమూడి గ్రామంలోని రైతులు పందిరి ద్వారా సాగు చేస్తున్న కూరగాయల పంటలను పరిశీలించారు. తీగజాతి కూరగాయలకు ఎక్కువగా పండు ఈగ, పాము పడగ తెగుళ్లు ఆశిస్తాయన్నారు. వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాడాల్సిన పురుగుమందులపై రైతులకు అవగాహన కల్పించారు.

రైతులందరూ ఈ-పంట నమోదును పూర్తి చేయాలి...

రైతులందరూ వారు సాగుచేస్తున్న పంటలకు సంబంధించిన ఈ-పంట నమోదును త్వరగా పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఏడీబీ రమేష్, మండల ఏఓ డీవీ భాస్కర్‌తో కలిసి ఆర్.ఎల్.పురంలో రైతులు సాగుచేస్తున్న సజ్జ పంటను పరిశీలించారు. పంట నమోదుపై అవగాహన కల్పించారు.



పందిరిలో కూరగాయల సాగును పరిశీలిస్తున్న ఉద్యానవన అధికారిణి సంధ్య

మరణించిన ఉద్యోగికి సంతాపం

ఒంగోలు: పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలోని పీఐయూ సింగరాయకొండ సబ్ డివిజన్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ డిప్యుటేషన్‌పై మార్కాపురం పీఆర్‌ఐ డివిజన్‌లో విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన సీహెచ్‌వీ నాగేశ్వరరావుకు జెడ్పీ ఉద్యోగులు శనివారం సంతాపం తెలిపారు. మార్కాపురం మండలం తిప్పాయపాలెం గ్రామ సమీపంలో ఆయన ప్రయాణిస్తున్న కారును ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయం తెలియడంతో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, సీఈవో బి.జాలిరెడ్డి, డిప్యూటీ సీఈవో హనుమంతరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జెడ్పీ కార్యాలయంలో ఉద్యోగులు కూడా నాగేశ్వరరావు అకాలమృతికి రెండు నిముషాలు మౌనం పాటించారు. జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ఈ ఘటన బాధాకరమన్నారు. నాగేశ్వరరావు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడ్ని వేడుకుంటున్నామన్నారు.









వర్షం.. హర్షం...

కొద్దిరోజులుగా మండుతున్న ఎండలతో ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు కురిసిన వర్షంతో ఊపిరి పీల్చుకున్నారు. ఒక్కసారిగా వాతావరణం చల్లగా మారడంతో ఉపశమనం కలిగిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- సాక్షి, ఒంగోలు

ఘనంగా గురురాఘవేంద్రస్వామి ఆరాధన



రాఘవేంద్రస్వామి మూలవిరాట్

ఒంగోలు మెట్రో: నగరంలోని సంతపేటలో గల గురురాఘవేంద్రస్వామి ఆలయంలో 352 ఆరాధన మహోత్సవాలను మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. మొదటిరోజు పూర్వారాధన, రెండోరోజు మధ్యారాధన, సుమారు 2 వేల మందికి అన్నదాన కార్యక్రమం, మూడో రోజు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతిరోజూ సాయంత్రం భక్తిగీతాలతో కచేరి, కోలాటం నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపకుడు చింతపల్లి గోపీచంద్ తెలిపారు. కార్యక్రమాల్లో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తనయుడు ప్రణీత్‌రెడ్డి, ఒడా చైర్‌పర్సన్ సింగరాజు మీనాకుమారి, మేయర్ గంగాడ సుజాత తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.